ప్రజాశక్తి

శుక్రవారం 12 ఏప్రిల్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఇదే చివరి అవకాశం..!

- 14న ఓట్ల చేర్పునకు తుది గడువు
- జిల్లాలో 20.44 లక్షల ఓటర్లు
- 2,460 పోలింగ్ బూత్

సార్వత్రికలకు సర్వం సిద్ధం చేస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల్లో భాగంగా ఓటర్లు చేర్పులు, మార్పుల కోసం చివరి అవకాశం కల్పించారు. ఈనెల 14న చివరి తేదీగా నిర్ణయించారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాపితంగా ఎనిమిది నియోజకవర్గాల పరిధిలో సుమారు 20,44,815 మంది ఓటర్లు నమోదయ్యారు. 2460 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. 10 లక్షల మంది పురుషులు, 10.44 లక్షల మంది స్త్రీలు ఓట్లు ఉన్నాయి. 18 సంవత్సరాలు నిండిన యువకులు ఎక్కువ మంది నూతనంగా ఓట్లు నమోదు చేసుకున్నారు. అధికార, ప్రతిపక్షపార్టీలు నమోదులో కీలకంగా వ్యవహరించాయి. అన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వార ఓటర్లు నమోదుకు అవకాశం కల్పించారు. కొత్తగా ఓటర్లు చేర్చుకున్న వారికి ఇంటికి కార్డులు పంపారు. 14న తరువాత ఓటర్లు తుది జాబితాను అధికారులు సిద్ధం చేస్తారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఎన్నికల సంఘం ఆదేశాలతో మరో సారి నూతన ఓటర్లకు అవకాశం లభించింది. ఓట్ల చేర్పులు నిరంతర ప్రక్రియ అయినప్పటికీ ఏడాది నుంచి అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టారు. ఫారం 6, ఫారం -7 పేరుతో బూత్ లెవల్‌నూ, గ్రామ సచివాయాలయాల్లో ఓటర్లు నమోదు ప్రక్రియ సాగింది. ఎక్కువ మంది చనిపోయిన వారి పేర్లు ఉండడంతో వీటిని తొలగించడానికి టిడిపి నేతలు అనేక సార్లు ఆందోళన నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోనూ అధికార వైసిపి నేతలు భారీగా కొత్త ఓటర్లు చేర్పించారు. ఇదే సమయంలో గ్రామ సచివాయలంలో వలస వెళ్లినవారి పేర్లు, చనిపోయిన వారిని తొలగించాల్సి ఉండంగా అది సక్రమంగా జరగడం లేదని సమాచారం. అధికారపార్టీకి అనుకూలమైన వ్యక్తులు పేర్లు మాత్రం ఓటర్లు జాబితాలో ఉంచి, ప్రతిపక్షపార్టీల వి తొలగించారనే విమర్శలు ఎదుర్కొన్నారు. కొందరు బిఎల్ఒలు సైతం అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరించారని కలెక్టర్‌కు రాజకీయపార్టీల నేతలు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ హరినారాయణన్ ప్రత్యేక చర్యలు చేపట్టడంతో అర్హులకు ఓటు హక్కు కల్పించారు. ఇంకా అనేక చోట్ల అవకతవకలు జరిగినట్లు విమర్శలున్నాయి. ప్రస్తుతం జరుగుతోన్న ఎన్నికలు ఎంతో కీలకం కావడంతో నూతన ఓటర్లు కీలకంగా మారారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులను చేర్పించారు. నేరుగా జిల్లా ఎన్నికల అధికారి పేరుతో ఓటర్ల కార్డులను ఇంటింటికి పంపారు. జిల్లా వ్యాపితంగా 20,44,315 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 10,00,474 మంది, స్త్రీలు 10,44,130 మంది ఉన్నారు. ట్రాన్స్‌జెండర్స్ 211 మంది ఇప్పటి వరకు ఓటు హక్క కలిగి ఉన్నారు. 2460 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. పది పోలింగ్ బూత్‌లకు ఒక అధికారి చొప్పున 246 మంది బిఎల్ఓఎస్‌ను నియమించారు.

వస నియోజకవర్గం	పురుషులు	స్త్రీలు	మొత్తం
1. కందుకూరు	112639	115069	227734
2, కావలి	116280	120567	236875
3, ఆత్మకూరు	105143	108803	213954
4. కోవూరు	128131	137278	265434
5. నెల్లూరు సిటి	115634	121626	237327
6, నెల్లూరు రూరల్	134528	141945	276493
7. సర్వేపల్లి	112326	118678	231030
8. ఉదయగిరి	119070	120842	239922
9. వెంకటగిరి	56723	59322	116046
మొత్తం	10,00,474	10,44,130	20,44 815

▶ 2లో

ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఎం లక్ష్యం

రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజాపక్షాన నిలిచే సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. గురువారం నెల్లూరు నగరంలోని శెట్టిగుంట రోడ్డు ప్రాంతంలో నగర నియోజ కవర్గానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ గెలుపును ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ నగర నియోజకవర్గం అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన మూలం రమేష్ యువజన సంఘంలో పని చేసిన అనుభవం ఉందన్నారు. కార్పొేంటర్‌గా ఉన్న సమయంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. కార్పొరేటర్‌గా అనేక అంశాలతో ప్రజలతో కలిసి మెలసి ఒకడిగా ఉంటూ గుర్తింపు పొం దారన్నారు. మిగతా అభ్యర్థులకు భిన్నంగా ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా చేసుకోని ఉద్యమాలు, పోరాటాలు తప్ప మరో ఆలోచన లేకుండా ముందుకు సాగారన్నారు. ఆ అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించుకోవడం ప్రజ లందరి బాధ్యత అన్నారు. మున్సిపల్

▶ 3లో

కరేడులో వైసిపి ప్రచారం

కరేడులో ప్రచారం చేస్తున్న బుర్రా సతీమణి లక్ష్మి

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని కరేడు పంచా యతీలో గురువారం ఎన్నికల ప్రచా రంలో భాగంగా కందుకూరు నియోజ కవర్గ వైసిపి అభ్యర్థి బుర్రా మధు సూదన్ యాదవ్, సతీమణి బుర్రా లక్ష్మి కి గ్రామస్తులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటింటి ప్రచారంలో పాల్గొని అందరితో మమేకమై ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారికలో భాగంగా మహిళలను ఆర్థికంగా బలవపేతం చేయాలనే ఉద్దేశ్యంతో వైఎస్ఆర్ మహిళలకు చేయూత, ఆసరా, అమ్మవడి వంటి పథకాలతో పాటు ఇంటి స్థలాలు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి సర్వ సంపూర్ణ హక్కులు కల్పించారని పేర్కొన్నారు. మహిళల రక్షణ కోసం దిశా చట్టం తీసుకువచ్చి నేనునాన్ననే భరోసా కల్పించాలని అందుకే వైఎస్ఆర్ జగన్ మోహన్ రెడ్డిని పంపిన కందుకూరు నియోజ కవర్గం అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ నెల్లూరుపార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి కి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలి పించాల్సిందిగా ఆమె ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు లింగారెడ్డి మధుసూదన్ రెడ్డి, కరేడు సర్పంచి చేవూరి. వెంకటేశ్వర్లు, శ్రీ సాయి పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు. శేషమ్మ,మాజీ సర్పంచి పి. పరంధామ రెడ్డి, బత్తుల రమణారెడ్డి అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకోండి..! ▶ 8లో

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి ▶ 7లో

ఎన్నికల కోడ్‌లోనూ తగ్గని మద్యం ◀◀ 2లో

స్వేచ్ఛాయుతంగా ఎన్నికల నిర్వహణ

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

మీడియాతో మాట్లాడుతున్న ముఖేష్‌కుమార్ మీనా

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పారదర్శకంగా స్వేచ్ఛగా, నిర్భయంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేపడు తున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. గురువారం కార్పోరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంట ర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారా యణన్, ఎస్పీ కె ఆరీఫ్ హఫీజ్‌తో కలిసి సిఇవో ముఖేష్ కుమార్ మీనా పరిశీలించారు. సిఇఒ ముఖేష్ కుమార్ మీనా మీడియాతో మాట్లా డుతూ ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో

▶ 2లో

పూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి : కలెక్టర్

▶ 8లో

టిడిపి ఇంటింటి ప్రచారం

ఇంటింటి ప్రచారం చేస్తున్న ఇంటూరి సతీమణి సౌజన్య

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని 8వ వార్డు కోటారెడ్డి నగర్ లో గల సచివాలయం వద్ద నుంచి కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కోటారెడ్డి నగర్ లోని ప్రజలు ఈసారి మా ఓటు సైకిల్ గుర్తుకే అంటూ మద్దతు తెలిపి స్థానికులు సౌజన్య వెంట ప్రచారంలో పాల్గొన్నారు. స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన 'మీ అందరి వాడైన ఇంటూరి నాగేశ్వరరావును ఎంఎల్ఏగానూ, మనసున్న పెద్దాయన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షులు రావి రాంబాబు, మాజీ కౌన్సిలర్ కొచ్చర్ల శ్రీనివాసులు వార్డు మహిళలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఇదే చివరి అవకాశం..!

(మొదటి పేజీ తరువాయి)

14న చివరి రోజు..!

సార్వత్రిక ఎన్నికల వేళ ఓటర్లకు చివరి అవకాశం లభించింది. ఈనెల 18 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతోంది,. మే 13న పోలింగ్, జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఈనెల 14 వరకు ఓటర్లు చేర్చుకోడానికి జిల్లా ఎన్నికల అధికారి అవకాశం కల్పించారు. జిల్లా వ్యాపితంగా అన్ని సచివాలయాల్లో అవకాశం ఇచ్చారు అదార్‌కార్డు జెరాక్స్, ఒక పాస్‌పోర్టు సైజ్‌ను జతచేయాల్సి ఉంటుంది. అప్పుడే అన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తారు. ఫోన్లో సమాచారం అందుతోంది. రెండు, మూడు రోజుల్లో ఎన్నికల అధికారి సంతకంతో గుర్తింపు కార్డును ఇంటికి చేర్చుతారు. ఇప్పటికే అనేక రకాల కార్డులను పోలింగ్ రోజులు ఉపయోగించుకోడానికి అవకాశం కల్పించారు. అధికారులు ఎన్నికల గుర్తింపు కార్డులు ఇంటికి చేర్చామని చెబుతున్నా పూర్తి స్థాయిలో అమలు జరగలేదు. అతి తక్కువ శాతం మాత్రమే ఫొటో గుర్తింపు కార్డులు అందజేశారు. ఇటీవల జరిగిన తిరుపతి ఉప ఎన్నికల్లోనూ భారీగా గుర్తింపు కార్డులతో నకిలీ ఓట్లు నమోదైన విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో పోలింగ్ సజావుగా సాగడానికి ఏలాంటి చర్యలూ తీసుకుంటారో చూడాల్సి ఉంది.

స్వేచ్ఛాయుతంగా ఎన్నికల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల నిర్వహణకు పూర్తిస్థాయిలో సన్నద్ధమైనట్లు చెప్పారు. మాడల్ కోడ ఆఫ్ కాండక్ట్, ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్, ఫ్లయ్యింగ్ స్క్వాడ్‌లు, వివిఎస్‌టిలు, ఎస్ఎస్‌టి బందాలను ఏర్పాటు చేసి ఎన్నికల సంఘం నిబంధనలు పక్కాగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈనెల 18 తరువాత పూర్తిస్థాయిలో ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని ఈ సందర్భంగా మీనా చెప్పారు. పైస్థాయి నుంచి కిందిస్థాయి అధికారుల వరకు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరు బాగుందని మీనా అన్నారు. కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించిన సిఈవో పలు విభాగాల పనితీరును అడిగి తెలుసు కున్నారు. సి విజిల్ ఫిర్యాదులు, సోషల్ మీడియా ఫిర్యాదులను ఎలా పరిష్కారం చేస్తున్నారు? కోడ్ ఉల్లంఘన పై ఎలాంటి చర్యలు తీసుకుం టున్నారు? సిబ్బందికి శిక్షణ పూర్తి చేశారా? మొదలైన విషయాలను అడిగి తెలుసుకొని ఎలా పరిష్కరిస్తున్నారు అని ఆరా తీశారు. ఓటు హక్కు ఆవశ్యకత, వినియోగం తెలుపుతూ ప్రత్యేకంగా రూపొందించిన అవగాహన మస్కట్ ను సిఈవో ముఖేష్‌కుమార్ మీనా ఆవిష్కరించారు. ఓటుహక్కును వినియోగిద్దాం...ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం, మే 13న ఓటు హక్కు వినియోగిం చుకుందా వంటి నినాదాలతో రూపొందించిన మస్కట్ అందరి దష్టిని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు, కోవూరు, నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్, సేదు మాధవన్. మలోల, ఎఎస్పీ సౌజన్య, నోడల్ అధికారులు శర్మద, ప్రసాదరావు, సదారావు, బాపిరెడ్డి, సాలెం రాజు, చందర్, అనిత, పద్మాదేవి, పివిజె రామారావు, సురేష్‌కుమార్, శ్రీనివాసులు, వెంకట్రావు, పద్మావతిపాల్గొన్నారు.

అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం : టిడిపి

కందుకూరు : వైసిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరిం చిందని టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే సోమ వారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2014 - 2019 మధ్యకాలంలో అభివద్ధి పథంలో నడిపిన అప్పటి సిఎం ,టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబును గెలిపించు కోవాల్సిన అవసర ముందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు పార్లమెంటు పరిధిలో ఎన్డీఏ కూటమి తరుపున నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, కందుకూరు నియోజకవర్గం నుండి ఎంఎల్ఎ అభ్యర్థిగా ఇంటూరి నాగేశ్వరరావును గెలిపిం చుకోవాలని పిలుపునిచ్చారు.

సంక్షేమ పథకాలతో పేదలకు మేలు : వైసిపి

ప్రజాశక్తి - లింగసముద్రం : ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎస్‌సిలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా అనేక సంక్షేమ పదకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని కందకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన లింగసముద్రంలోని వేముల అంజయ్య కళ్యాణమండపంలో వైసిపి ఆధ్వర్యంలో ఎస్సీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వైసిపి అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్, వైసిపి రాష్ట్ర నాయకులు జూపూడి ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వీరికిఆ సామాజిక వర్గం నుంచి ముఖ్య నేతలు ఘన స్వాగతం పలికారు. వైసిపి నాయకులు గారపాటి మహేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివి ధంగా రాష్ట్రంలో ఉన్న ఎస్సీలకు నేరుగా వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎస్సీల కొరకు వారి అభివద్ధి కొరకు సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని గుర్తు చేశారు. కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా తనను నెల్లూరు పార్ల మెంట్ వైసిపి అభ్యర్థి విజయ సాయిరెడ్డిని ఆదరించాలని కోరారు..వైసిపి రాష్ట్ర నాయకులు జూపూడి ప్రభాకర్ రావు మాట్లాడుతూ పేదలకు పెత్తందారులకు జరుగుతున్న ఎన్నికల్లో పేదల పక్షాన నిలబడిన జగన్మోహన్ రెడ్డిని మనమందరం గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కష్ణయ్య, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ అరుణ,వైసీపీ మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, కందుకూరు మండలం వైసిపి రూరల్ కన్వీనర్ కిషోర్,వైస్ ఎంపీపీ ఎడవల్లి లత,సర్పంచులు ఎంపీటీసీలు,వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జూపూడి ప్రభాకర్‌రావు

ప్రజా సమస్యల పరిష్కారమే సిపిఎం లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) :

కార్పొరేషన్‌లో ఒక ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలందరి తరపున పోరాటం చేశారో నేడు ప్రజలందరి, ఉద్యోగుల, వ్యాపారస్తుల, శ్రామిక మహిళల తరుపున పోరాటం చేసేందుకు ఒక గొంతుక అసెంబ్లీలో కావాలని అది ఒక కమ్యూనిస్టు పార్టీకి చెందిన అభ్యర్థి మూలం రమేష్ వల్లనే సాధ్య మవుతుందన్నారు. టిడిపి,వైసిపి అభ్యర్థులు ఇబ్బడి ముబ్బడిగా నగదు, మద్యం పంపిణీ చేసి ఓట్లు కొనుగోలు చేసి రాజకీయాన్ని వ్యాపారంగా మార్చి సంపాదనకు ఒక సాధనంగా మార్చు కుంటున్నారన్నారు. గడిచిన పదేళ్ల నుంచి ప్రజలను ఏ మాత్రమూ పట్టించుకోవడం లేదని, రాష్ట్రంలో జరుగుతున్నది ఇదే అన్నారు. రాష్ట్రం, జిల్లా ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యానికి గురైందని, పరిశ్రమలు లేవని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవని, ధరలు ఆకాశాన్నం టుతున్నాయన్నారు. ప్రజలకు బతుకుదెరువు ఒక సమస్యగా మారిపోయిన ఈ రోజుల్లో దీనికి వ్యతిరేకంగా పోరాటం చేసే సిపిఎం అభ్యర్థి గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని పిలుపు నిచ్చారు.జిల్లాలో జెన్‌కో ను ప్రయివేటీకరణ చేయకుండా అడ్డుకున్నామంటే ఒక్క సిపిఎం, ట్రేడ్ యూనియన్లు చేసిన పోరాట ఫలితమే అని గుర్తు చేశారు. సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ మాట్లాడుతూ ప్రజలకు ముందుగా రంజాన్ పండుగను పురస్కరించుకొని మైనార్టీ సోదరులకు శు భాకాంక్షలు తెలియజేశారు. తాము ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో స్థానికులు అనేక సమస్యలు తమ ముందుకు తీసుకొచ్చారన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య, ఇళ్ల రిజిస్ట్రేషన్ చేసుకొనేందుకు అనుమతులు లేవంటూ ఆవేదన వ్యక్తం చేశారన్నారు.ఈ సమస్య పరిష్కారానికి సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. ప్రతి నిత్యమూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఎం బల పరిచిన అభ్యర్థినైన తనకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మూలి వెంగయ్య, కె.అజయ్ కుమార్, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జి. నాగేశ్వం రావు, బి.పి.నరసింహ, ఎం.వి. రమణ, నగర కమిటీ సభ్యులు చిరంజీవి, చెంగయ్య, శాఖా కార్యదర్శులు సుధాకర్, ధర్మాసనం తిరుపాలు, రాంబాబు, ప్రసాదు, నాగరాజు, నాగయ్య, రమణయ్య, గూడ్సుషెడ్ కార్మి కులు పాల్గొన్నారు.

సిపిఎం సానుభూతిపరుడు మృతి

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని 15వ డివిజన్ పరిధిలోని తుమ్మలకట్ట సంఘం ప్రాంతంలోని సిపిఎం సానుభూతిపరుడు బి.రమణయ్య (52) పెయింటర్ గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందారు. రమణయ్యకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. రమణయ్య భార్య వెంకటేశ్వరమ్మ ఐద్వా సంఘం సభ్యురాలు. రమణయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, నాయకులు మూలి వెంగయ్య, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సిపిఎం నాయకులు కె.అజయ్‌కుమార్, కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, అల్లంపాటి శ్రీనివాసులరెడ్డి, మల్లి, బి.పి నరసింహా, పి. సూర్యనారాయణ,దయాకర్, రమణారెడ్డి, మహిళ శాఖ కార్యదర్శి సుబ్బమ్మ ఉన్నారు.

డిజిటల్ చెల్లింపులపై సూచనలు

నెల్లూరు :విద్యుత్ చెల్లింపులకు సంబంధించి డిజిటల్ పేమెంట్ చేయువారు.. నూతన కోడ్స్ తో బిల్లులు చెల్లించాలని విద్యుత్ శాఖ నగర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ సోమశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నూతన వెంకటేశ్వరపురం సెక్షన్ కోడ్ 33215, టౌన్ హాల్ సెక్షన్ నూతన కోడ్ 33134 అమలులోకి వచ్చిందన్నారు. వెంకటేశ్వరపురం సెక్షన్ పరిధిలోకి వచ్చు వినియోగదారులు ఇక వారి సర్వీసు నెంబర్ లోని మొదటి అయిదు అంకెలు 33211 బదులు 33215 ను వినియోగిం చాలన్నారు. కోడ్‌లోని మొదటి 5 అంకెలు మాత్రమే మారుతాయి మిగిలిన 8 అంకెలలో ఎటువంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. టౌన్ హాల్ సెక్షన్ పరిధిలోని వినియోగదారులు 33114 బదులుగా 33134 న్యూ కోడ్ తో విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి ఉంటుందన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి - లింగసముద్రం

రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం లింగసముద్రం, పెద్దపవని గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాల్లో ముస్లిం సోదరులు పండుగను ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారు జాము నుంచి మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. లింగసముద్రం పంచాయతీలోని సచివాలయం-1 కు వెళ్లే రోడ్డులోని ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాటుచేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పేదలకు దానధర్మాలు చేశారు.

కందుకూరు : కందుకూరు పట్టణం లో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం ఆహ్వానం మేరకు ఇంటి వద్ద జరిగిన విందు

లింగసముద్రంలో..

కార్యక్రమానికి కందుకూరు టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు హాజం య్యారు. నాగేశ్వరరావు సలాం కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఉన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా కందుకూరు పట్టణంలోని మసీదులు,ఈదిగాలు ప్రార్థనలతో కిటకిటలాడుతూ కనిపించాయి. మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లింలు ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకోవడం కనిపించింది.

గుడ్లూరు : ముస్లిం సోదరుల పర్వదినం అయిన రంజాన్ వేడుకలు గుడ్లూరు మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు మండలాలలోని తెట్టు లో ఉన్న సుల్తాన్ బీబీ దర్గా దగ్గర నమాజు కార్యక్రమానికి భారీ ఎత్తున ముస్లిం సోదరులు హాజరయ్యారు. భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు నిర్వహించారు. గుడ్లూరు మసీదులో ఉదయం నుంచి నమాజు ప్రార్థనలు నిర్వహించారు.

ఆహారపొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి - లింగసముద్రం : రంజాన్ సందర్భంగా లింగసముద్రంలోని ఎస్ఎంఎస్ మెడికల్ షాప్ వారు సుమారు 50 మంది పేదలకు ఆహార పొట్లాలు అందేసింది. అందజేశారు. గురువారం ఎస్ఎంఎస్ మెడికల్ షాప్ వద్ద షాప్ యజమాని షేక్ హనీఫ్ వారి కుమారులు భోజనం ప్యాకెట్లను పేదలకు అందజేశారు.రంజాన్ రోజు దానధర్మాలు చేస్తే మంచి జరుగుతుందని భావిం చడం తోపాటు తాను సంపాదించిన దాంట్లో పేదలకు రంజాన్ పండుగ రోజున సహాయం చేయడం ఆనందం కలిగిస్తుందని హనీఫ్ అని చెప్పారు.

'బుర్రా'కు స్వాగతం

ప్రజాశక్తి - లింగసముద్రం : కందుకూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి బుర్రా మధు సూదన్ యాదవ్ కు లింగసముద్రం వైసిపి నాయకులు మట్టే బ్రదర్స్ ఘనస్వాగతం పలికారు. గురువారం ఆయన లింగసముద్రంలోని ఎస్సీ ఆత్మీయ సమా వేశానికి వచ్చారు. సమావేశం అనంతరం లింగసముద్రంలోని కోటయ్య సమాధి సెంటర్లో ఉన్న మట్టే వారి కాంప్లెక్స్‌కు జూపూడి ప్రభాకర్ రావు తో కలిసి మధుసూదన్ యాదవ్ వచ్చారు. వీరికి బిసి నాయకులు మట్టే బ్రదర్స్ వేణు గోపాల్,మాల్యాద్రి, నరసింహ వారి కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. వీరితోపాటు లింగసముద్రం మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కష్ణయ్య,వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతి రెడ్డి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ అరుణను సన్మానించారు. అనంతరం మధుసూదన్ యాదవ్ మాట్లా డుతూ అందరు కలిసి కట్టుగా పని చేసి సమన్వయంతో పార్టీ విజయం కోసం కషి చేయాలనీ కోరారు. మాలకొండ రాయుని పాలెం సర్పంచి వంటేల శ్రీనివాసులు, నాయకులు ఏందోటి పెద్ద మాల్యాద్రి, చీమల శ్రీనివాసులు యాదవ్, మలిరెడ్డి నరసిం హారెడ్డి, బోడి హరీష్,మాలకొండయ్య, పుచ్చకాయలు సురేష్,గుర్రం రామారావు, కోనూరి శివరా మయ్య, పూరీమిట్ల శ్రీను,కొమ్మి పోతులూ రయ్య, కల్లగుంట ప్రసాద్, తదితరులు,ఉన్నారు.

బుర్రా, జూపూడిలను సన్మానిస్తున్న మట్టే బ్రదర్స్

అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామని ఎస్పి కె.ఆరీఫ్ హఫీజ్ పేర్కొన్నారు.జిల్లాలోకి ప్రవేశించే అన్ని మార్గాలలో చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం, నాటు సారా, గంజాయి మొదలగు ఇతర అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. అందులో భాగంగా గురువారం తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న దుత్తలూరు పరిధిలో లక్ష

తనికీలు నిర్వహిస్తున్న దృశ్యం

రూపాయలు, రాపూరు పరిధిలో రూ.1,99,500 నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పేకాట స్థావరంపై దాడులు చేసి కందుకూరు పరిధిలో ఇద్దరిని అదుపులోకి తీసుకొని నగదు రూ.1100 స్వాధీనం చేసుకున్నారు. చిన్నబజార్ పరిధిలో 15, దుత్తలూరు-15, దగదర్తి-16, ఉదయగిరి-8 ఎస్ఇ బి-124, మొత్తం బాటిల్స్-178 మద్యం బాటిల్స్‌లను సీజ్ చేశామన్నారు.ఎన్నికల కోడ్ అమలులోని నేపథ్యంలో ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు రూ.50వేలకు మించి నగదు, ఎక్కువ నగలు తీసుకెళ్లొద్దని, ఒకవేళ అవసరాల రీత్యా తీసుకెళ్తే సంబంధిత ఆధారాలు, ధృవీకరణ పత్రాలను అధికారులకు చూపించాలని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అందరూ తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎక్కడైనా ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే సి-విజిల్ యాప్ ద్వారా (లేదా) టోల్ ఫ్రీ నంబర్ డయల్ 112 లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయొచ్చన్నారు. అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలో గురువారం రంజాన్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. రంజాన్ పండుగను పురస్కరించుకొని మండలంలోని వరిగొండ, కామాక్షినగర్, మాచర్లవారిపాలెం, పేడూరు, నరుకూరు, చింతోపు, ముంగలదొరువు, కొత్తపాలెం, వెంకన్నపాలెం, కోడూరు, ఈదూరు, మండపం, వరకవిపూడి, తదితర గ్రామాల్లోని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిములు ఇంటిల్లి పాది నూతన వస్త్రాలు ధరించారు. మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈద్గాలో ముస్లిములతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు. అందరు సుఖ: సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

ప్రార్థనలు చేస్తున్న నాయకులు

ముగిసిన ఉపవాస దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెలరోజులపాటు ముస్లిం సోదరులు అల్లాను ప్రార్థించి.. ఉపవాస దీక్ష చేపట్టారు.. ఆ అల్లా దీవెనలు ప్రజలందరిపై ఉండాలని నెల్లూరు పార్లమెంటు ఎన్‌డిఎ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు తెలిపారు.పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని వారు టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో కలిసి బారాషహీద్ దర్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో గురువారం పాల్గొన్నారు. మత పెద్దలు దివ్య ఖురాన్ సూత్రాలను ఆలపించారు. రంజాన్ పండుగ సందేశాన్ని వినిపించారు. ముందుగా వీరికి ముస్లిం మత పెద్దలు, ముస్లిం మైనార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశాం

పలుచోట్ల మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

కోవూరులో పూల్ చిత్రపటానికి నివాళులు

నెల్లూరు నగరంలో పూల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-విడవలూరు

కోవూరు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి సందర్భంగా వైసిపి నాయకులు దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, జెడ్‌పిటిసి సభ్యులు శ్రీలత పూలే చిత్రపటాలకు పూలమాలేసి నివాళు లర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు జ్యోతి రావు పూలే అని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ అయన చూపిన బాటలో నడవాలని పిలుప నిచ్చారు. కార్యక్రమంలో కవరగిరి శ్రీలత, నీలపరెడ్డి హరిప్రసాద్ రెడ్డి, వేణగోపాల్, శివ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శమని... ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు కషి చేశారని ఆయనను ప్రజలందరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని టిడిపి నేతలు పేర్కొన్నారు.నెల్లూరులోని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో...మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో నెల్లూరు పార్లమెంట్ ఎన్‌డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతిరెడ్డిలతో కలిసి... టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అబ్దుల్ జలీల్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని గొలగమూడి సమీపంలోని ఆత్మ జ్యోతి రావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో గురు వారం జ్యోతిరావు పూలే జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూల చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినిల సాంస్కతిక కార్యక్రమాల ఎంతగానో ఆకట్టుకున్నాయి. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ దమ్ము కొండలరావు, వాయిస్ ప్రిన్సిపల్ సుజాత, అపర్ణ, మురళి బాబు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

సోమిరెడ్డి గెలవాలని పూజలు

ప్రజాశక్తి-వెంకటాచలం

సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మే 13 జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలవాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండలంలోని గొలగమూడి క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న అడవిలోని శివాలయంలో గురువారం ఆయన పాలాభిషేకం నిర్వహించి పూజలు చేపట్టారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

నేడు జయహో బిసి సదస్సు

ప్రజాశక్తి-వెంకటాచలం

స్థానిక టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జయహో బీసీ సదస్సుతో పాటు నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్ గురువారం తెలిపారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా సోమిరెడ్డి కుమార్తె డాక్టర్ సింధు రెడ్డి పాల్గొంటారన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పకుండా విచ్చేయాలని కోరారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-వెంకటాచలం

నెల్లూరులోని వేదాయపాలెంలోని సోమిరెడ్డి కార్యాలయంలో బుధవారం మండలంలోని తిక్కవరపాడు, రామదాసు కండ్రిగ ,కసుమూరు పంచాయతీ వడ్డిపాలెం గ్రామాలకు చెందిన 80 కుటుంబాలు సోమిరెడ్డి సమక్షంలో వైసీపీని వీడి టిడిపిలోకి చేరారు వీరందరికీ సోమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో గుమ్మడి రాజా యాదవ్, రమేష్ నాయుడు, మేదరమెట్ల, కోదండరామ నాయుడు, వెంకటేశ్వర నాయుడు, హరికష్ణ, శ్రీహరి నరసయ్య, రమణలున్నారు.

ఇంటి వద్దకే రూ.4వేలు పింఛన్..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

టిడిపి అధికారంలోకి వచ్చి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి ఇంటికి వచ్చి రూ.4వేలు పింఛన్‌తో పాటు ఏప్రిల్, మే, జూన్‌లకు సంబం ధించి అదనంగా రూ.3వేలు కూడా అందించడం జరుగుతుందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 37వ డివిజన్, మిలటరీ కాలనీలో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్, మే, జూన్ పెన్షన్ కు 1000 రూపాయలు కలిపి జులైలో మొత్తం 7000 రూపాయలు పెన్షన్ ను చంద్రబాబు నాయుడు అందిస్తారన్నారు.ఒకచేత్తో పది

గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

రూపాయలు ఇచ్చి మరో చేత్తో వందరూపాయల లాక్కునే దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనం పాలన్నారు.దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఒక్క ఆంధ్రప్ర దేశ్‌మేనన్నారు.మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు రూరల్ నుంచి పోటీ చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డినీ ఆశీర్వదించి, గెలిపించాలని నంది మండలం మాజీ మేయర్ భానుశ్రీ తెలిపారు.

ఈదగాలిలో ప్రచారం చేస్తున్న దృశ్యం

.ఈదగాలిలో ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి,-వెంకటాచలం

మండలంలోని ఈదగాలి పంచాయతీలో సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుమార్తె డాక్టర్ సోమిరెడ్డి సింధు రెడ్డి తండ్రి కోసం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సర్వేపల్లి ప్రజల ఆశీస్సులతో తన తండ్రి సోమిరెడ్డి మూడోవ సారి ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయమన్నారు.సర్వేపల్లి సమగ్ర అభివద్ధి కోసం మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి సోమిరెడ్డి గారిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు చల్ల నాగార్జున రెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు దువ్వూరు లక్ష్మమ్మ, సీనియర్ నాయకులు హరి రెడ్డి, బెల్లంకొండ కష్ణమ్మ, కష్ణయ్య తదితరులు ఉన్నారు.

క్రైమ్ రివ్యూ మీటింగ్

ప్రజాశక్తి-కావలి

కావలి సెబ్ కార్యాలయంలో సబ్ అధికారులతో ఎపి సెబ్ హెడ్ క్వార్టర్స్ డిప్యూటీ కమిషనర్, డాక్టర్ కె.శ్రీనివాసరావు రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. జరగబోయే ఎన్నికల్లో సెబ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, ఎపి సెబ్ కమిషనర్ రవి ప్రకాష్‌రావు సూచనల మేరకు ఈ రివ్యూ మీటింగ్ నిర్వహించామన్నారు. రాబోయే ఎన్నికల్లో మద్యం అక్రమ నిలవలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, ఆయన తెలిపారు. ఏ రాజకీయ పార్టీలకు కొమ్ము కాయకుండా నిష్పక్షపాతంగా మద్యం అక్రమ నిలవలపై చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న ఎలక్షన్‌లో అక్రమ మద్యం ప్రభావం ఉండకుండా గట్టిగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సమావేశంలో ఎపి సబ్ హెడ్ క్వార్టర్స్ ఎ.ఇ. ఎస్.ప్రభాకర్ రావు, కావలి సెబ్ సిఐ టి.లక్ష్మణ స్వామి, కందుకూరు సెబ్ సిఐ ఎం.వెంకటేశ్వర్లు, కావలి సెబ్ ఎస్ఐ రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పల్లవోలులో వైసిపి యువత ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరలుకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఇఫ్తార్ విందులో హిందూ – ముస్లిం సోదరులు కలిసి పాల్గొనగా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు, మండల వైసిపి యువత అధ్యక్షులు చంద్ర.నారాయణ స్వామి, యువనాయకులు గంగినేని విజయకుమార్, ఎస్‌కె.లాలు, వైసిపి సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ పొంగూరు సుధాకర్, సర్పంచ్ బిల్లుపాటి.వెంకటేశ్వర్లు, ఎస్‌కె సద్దాం, పఠాన్.గౌస్ భాషా, రియాజ్, రఫీ, సందీప్, బోయపాటి.నాగేశ్వరరావు, ముప్పాళ్ల.తిరుపతి, టి.సాయి, సింహాద్రి, ఎ.సాయి పాల్గొన్నారు.



టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-మర్రిపాడు

మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి మేనల్లుడు బ్రాహ్మణ పల్లికి చెందిన బిజివేముల సురేంద్రనాథ్ రెడ్డి, గ్రామానికి చెందిన వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, రాజాల రామకృష్ణారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి, సింగారెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, మానం వెంకటేశ్వర్లు, చల్లగొలుసు రమేష్, పళ్ళాల లక్ష్మీరెడ్డి, ఏసుతోక రామకృష్ణ, రెట్లు వెంకటేష్, మజ్జారి ఆదికేశవ, పూడు సుబ్బారెడ్డి, కసిరెడ్డి పొలిరెడ్డి గురువారం నెల్లూరులోని ఆనం నివాసంలో వైసిపి నుంచి టిడిపిలో చేరారు. వీరికి మాజీ మంత్రి ఆత్మకూరు టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని వారిని కోరారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు

ప్రజాశక్తి-కావలి : జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రభుత్వాలు దెబ్బ తీస్తున్నాయని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. గురువారం కావలి పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ వద్ద జ్యోతిరావుపూలే 197వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలేసి నివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రభుత్వాలు దెబ్బతీస్తున్నాయని జిల్లాలోనే సాంఘీక సంక్షేమ హాస్టళ్లను బాలికలకు సంబంధించినవి 27వరకు ఎత్తివేశారని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వాలు నిర్మించలేదన్నారు. అనేక సాంఘీక సంక్షేమ హాస్టళ్లకు ఒక్క తలుపు కూడా పెట్టలేదన్నారు. అన్ని శిథిలావస్థకు చేరాయన్నారు. చాకలి, మంగలి, వడ్రంగి, విశ్వ బ్రాహ్మణ, అలాంటి కుల వృత్తులు చేసుకొనే వారికి ఆర్థిక చేయూత ఏమీ ఇవ్వక పోవడం అన్యాయమన్నారు. గతంలో కుల వృత్తులు చేసుకొనే వారికి 50శాతం రాయితీతో ఆర్థికసాయం చేసేవారని తెలిపారు. 200 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ జ్యోతిరావు పూలే ఆశయాలు నెరవేరలేదన్నారు. రిజర్వేషన్ ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధులు వారు కూడా అసెంబ్లీలో పట్టించుకోక పోవడం దుర్మార్గమైన విషయమన్నారు. పూలే ఆశయాలు కోసం అందరం పోరాడాలన్నారు. కార్యక్రమంలో సాదు ప్రసాద్, కనకాల ఏడుకొండలు, జెడ్డా వాసు, తిరుపతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని గురువారం కావలి ఆర్‌టిసి బస్టాండ్‌కు దగ్గరలో ఉన్న ఆ మహానీయుని విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ లెక్చరర్స్ అసోసియేషన్ తరుపున పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు మందాటి.రాజేంద్ర మాట్లాడుతూ పూలే భారతదేశంలో మొట్ట మొదటి సామాజిక ఉద్యమకారుడని అప్పటిదాకా సమాజంలో కొందరికే పరిమితమై ఉన్న విద్యను అందరి దగ్గరికి చేర్చిన గొప్ప ఉద్యమ కారుడని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కాంతారావు, మోహన్, ప్రతాప్, లోకేష్, వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం కావలి పట్టణంలో మెయిన్ రోడ్డులో మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి ఉత్సవాలను కావలి ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎం.ఇ.ఎఫ్. నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ పూలే దళిత పీడిత వర్గాల చెందిన మహిళలకు నిరక్ష్యరాసులకు పూలే దంపతులు ఏ విధంగా ఆ రోజుల్లో అక్షరాస్యతనీ నేర్పించారో పూలే దంపతులిద్దరూ చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు దశదిశ నిర్ధేశకుడు అయి ఆయనను ఎలా నడిపించారనే ముఖ్యమైన విషయాలను తెలియజేశారు. కార్యక్రమంలో పట్టణ ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద మహేష్ మాదిగ, ఎంఎస్‌పి కావలి పట్టణ అధ్యక్షులు చేవూరు వరప్రసాద్ మాదిగ, ఎం.ఇ.ఎఫ్. జాతీయ ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మాదిగ, ఎంఎస్‌పి జిల్లా మహిళా అధ్యక్షురాలు గారా జానకి మాల, ఎస్‌సి ఎస్‌టి మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు లాయర్ ఐ.సాయి ప్రసాద్ ఎంఇఎఫ్ నాయకులు రమణయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం కావలి పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి బిసిఇఎఫ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బిసిఇఎఫ్ నాయకులు వి.మాధవ, పి.మాధవ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఘనతను కొనియాడారు. వారి ఆశయ సాధన కోసం నిరంతరం పనిచేస్తామని వారు వెల్లడించారు. ఇందులో భాగంగా బిసిఇఎఫ్, నాయకులు పి.చెన్నకృష్ణయ్య, రాజేంద్ర తదితరులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, మహిళల కోసం పూలే దంపతులు చేసిన త్యాగాలను వారు గుర్తు చేశారు. టివిఎస్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం పూలే తన జీవితాన్ని త్యాగం చేశారని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ఎ.వెంకటేశ్వర్లు, వై.రమణయ్య, పి.ఏసు దాసు, ఎన్.రామయ్య, వి.వేణు గోపాల్, సింహాద్రి, తదితరులు నివాళులర్పించారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని సిబ్బంది స్మరించుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, టైపిస్ట్ శశికళాధర్ శర్మ, ఎపిఒ దయాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మహాత్మా జ్యోతిరావు పూలే ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు సయ్యద్ మహబూబ్ బాషా, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి బకీరు జాషువా పేర్కొన్నారు. గురువారం స్థానిక అరుంధతీయవాడలో మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాషువా మాట్లాడుతూ సంఘసంస్కర్త, సామాజిక కార్యకర్త, ఆలోచనపరుడు అని తెలియజేశారు. అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషి చేశారన్నారు. ముందుగా ఎంఆర్‌పిఎస్ బిసి మైనార్టీ నాయకులు సయ్యద్ మహబూబ్ బాషాతో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా సీనియర్ నాయకులు బెజవాడ బాల గురవయ్య మాదిగ, బకీరు కిరణ్ కుమార్ మాదిగ, నల్లిపోగు హజరత్ మాదిగ, ఎద్దల మధు కిరణ్ మాదిగ, బకీర్ చిన్న, రాయి నూతల కృష్ణ, బిసి నాయకులు ప్రసాద్ ఆచారి, పలువురు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గురువారం కావలి టిడిపి కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కావలి ఎంఎల్‌ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పూలే చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

'కావలి' అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కావలి

ఎంఎల్‌ఎగా ఒక్క అవకాశం కల్పిస్తే, కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుతానని, ప్రశాంత వాతావరణం నెలకొల్పుతానని ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని ఆముదాలదిన్నె పంచాయతీలోని గ్రామాల్లో, తుమ్మలపెంట పంచాయతీ, మోర్లవారిపాలెం గ్రామంలో నాయకులు ర్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ప్రచారం నిర్వహిస్తున్న కావ్య క్రిష్ణారెడ్డి

మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. పూలవర్షం కురిపిస్తూ, బాణా సంచా పేలుస్తూ ఆహ్వానం పలికారు. టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా తనను, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. స్థానిక ఎంఎల్‌ఎ అరాచకాలు అంతమొందించడానికి టిడిపికి ఓటు వేయాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ప్రాంతం ఎంత అభివృద్ధి చెందిందో తుమ్మలపెంట రోడ్డు పరిస్థితి చూస్తే అర్థమవుతుందన్నారు. కొనదిన్నె గ్రామంలో 5 బోర్లు టిడిపి ప్రభుత్వంలో వేస్తే, నేడు వాటి ఆనవాళ్లు కూడా కనబడకుండా మొత్తం బోర్ల వస్తువులను సైతం దోచుకెళ్లడం జరిగిందన్నారు. కావలికి కూతవేటు దూరంలో ఉన్న ఈ పంచాయతీలో అభివృద్ధి శూన్యమన్నారు. సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీలు టిడిపి ప్రభుత్వంలో మాత్రమే వేయడం జరిగిందన్నారు. ఎంఎల్‌ఎకు సంపాదనపై మోజు తప్ప నియోజకవర్గంపై ప్రేమ లేదని విమర్శించారు. బిసిలకు 34 శాతం రిజర్వేషన్ టిడిపి కల్పిస్తే, వైసిపి ప్రభుత్వం 24శాతానికి తగ్గించారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నుండి సబ్సిడీలు, లోన్లు లేకుండా పోయాయన్నారు. రెండుసార్లు ఎంఎల్‌ఎగా గెలిచిన ప్రతాప్ రెడ్డి ఏమి చేశారో ఆలోచించాలన్నారు. ఎంఎల్‌ఎ మన ఆస్తులు దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. వైసిపి నాయకులు చివరకి శ్మశానాలు సైతం ఆక్రమించుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని, అరాచక పాలనకు ముగింపు పలకడానికి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడపడానికి చంద్రబాబు ముఖ్యమంత్రిగా రావాల్సిన అవసరం ఉందన్నారు. వైసిపికి ఓటేసి మరోసారి మోసపోవద్దని కోరారు. సంపద సృష్టించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుందామని తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే పెన్షన్ రూ.4వేలు ఇస్తామని, స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి రూ.15వేలు అందజేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, 18 యేళ్లు నిండిన ఆడ బిడ్డలకు నెలకు రూ.1500, రైతులకు సంవత్సరానికి రూ.20వేలు అందజేస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో 50 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-మర్రిపాడు



ఆత్మకూరు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో మండలం ఏపిలగుంట గ్రామానికి చెందిన టిడిపికి చెందిన 50 కుటుంబాలు వైసిపిలో చేరాయి. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేయగలిగిందే చెబుతాడని, చెబితే తప్పక చేస్తాడని ప్రజల్లో బలమైన నమ్మకం ఉందని, ఆ నమ్మకంతోనే ప్రతిపక్ష పార్టీలకు చెందిన వారు సైతం జగన్‌మోహన్ రెడ్డి వెంట నడిచేందుకు వస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగనన్న సారథ్యంలో రానున్న రోజుల్లో ఆత్మకూరు నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తామని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. పార్టీలో చేరిన వారు రానున్న ఎన్నికల కోసం కష్టపడి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి నాయుడు, హజరత్ రెడ్డి తదితరులున్నారు.

రమణయ్యకు నివాళులు

ప్రజాశక్తి-ఉదయగిరి

అనారోగ్యంతో మరణించిన రేఖలగుంట రమణయ్య మృతదేహానికి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నివాళులర్పించారు. గురువారం మండల పరిధిలోని పుల్లాయపల్లె గ్రామంలో ఇటీవలన అనారోగ్యం బాధపడుతూ మరణించిన రేఖలగుంట్ల రమణయ్య మృతి చెందినట్లు సమాచారంతో ఆయన మృతదేహం వద్దకు చేరుకొని పూల మాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి ఆ కుటుంబానికి ఆర్థికంగా అన్ని విధాలుగా ఆర్థికంగా సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి మూలే పద్మజ వినయ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కల్లూరి శ్యామలదేవి కృష్ణా రెడ్డి, మాజీ సర్పంచ్ అక్కుల్ రెడ్డి, నాయకులు వీరారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆత్మకూరు' నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

టిడిపి నాయకులతో కలిసి రాబోయే రోజుల్లో ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఇటీవల వైసిపి నుండి టిడిపి తీర్థం పుచ్చుకున్న ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి రూరల్ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తన ప్రయాణం కొనసాగించానని, ఆత్మకూరు ఎంపిపిగా ఎన్నికయ్యానని తెలిపారు. దివంగత మంత్రి గౌతమ్‌రెడ్డి సమయంలో ఆయనతో తనకు ఉన్న అవినాభావ సంబంధం చాలా సంతోషంగా తన ప్రయాణం కొనసాగించన్నారు. కానీ పరిస్థితులకు అనుగుణంగా గౌతమ్‌రెడ్డి చనిపోయారని తెలిపారు. తర్వాత విక్రమ్ రెడ్డి ఆత్మకూరు శాసనసభ్యులుగా వచ్చారని, ఆయన వచ్చిన తర్వాత కొన్ని పరిస్థితులు అనుగుణంగా తాను ఎంఎల్ఎ

మాట్లాడుతున్న కేత వేణుగోపాల్‌రెడ్డి

దగ్గరికి సంబంధాలు కొనసాగిస్తూ ఉన్నానని తెలిపారు. కానీ కొన్ని పరిస్థితుల ప్రభావం వల్ల పార్టీ మారాల్సి వచ్చిందన్నారు. గతంలో పరిస్థితులకు అనుగుణంగా ఆనం రామ నారాయణ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో చూశానని తెలిపారు. అందులో భాగంగానే ఇవాళ ఆనం రామ నారాయణరెడ్డి ఆత్మకూరు నియోజక వర్గం ఎంఎల్ఎగా బరిలో ఉన్నారన్నారు. కాబట్టి ఆత్మకూరును అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లే వ్యక్తి ఆనం రామనారాయణరెడ్డిపై నమ్మకంతో పార్టీ మారానని తెలియజేశారు. కానీ కొంతమంది ఏదో నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని, పార్టీ మారడానికి నోట్లు తీసుకున్నారని, రకరకాలుగా దుష్ప్రచారం చేస్తున్నారని, అవన్నీ కూడా ఎవరికి తోచినట్టు వాళ్లు అనుకోవడం సబబు కాదన్నారు. అలాంటి విమర్శలు మానుకోవాలన్నారు. కేవలం ఆనం రామనారాయణ రెడ్డితో ఆత్మకూరు అభివృద్ధి జరుగుతుందనే ఉద్దేశంతో ఇవాళ పార్టీ మారాను కాబట్టి రాబోయే రోజుల్లో ఆత్మకూరు పట్టణం నాయకులతో అందరితో కలిసి సమానంగా వాళ్లతో పంచుకుంటూ ఆత్మకూరులో టిడిపి అభివృద్ధికి, టిడిపి అధికారంలో వచ్చేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులిమి శైలజా రెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు సుంకర పెంచలయ్య చౌదరి, చల్లా రవికుమార్ రెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి నాగభూషణమ్మ, తోడేటి వెంకటయ్య, తదితరులున్నారు.

పల్లిపాడులో 'జయహో బిసి'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని పల్లిపాడు గ్రామంలో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి మండల కన్వీనర్ రావెళ్ల వీరేంద్ర చౌదరి పాల్గొన్నారు. తొలుత జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ బిసిలంతా ఒకటై వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో బిసిలపై ఎన్నో దాడులు జరిగాయన్నారు. బిసిలకు రావాల్సిన నిధులన్నీ పక్కదారి మళ్లించినట్లు తెలిపారు. బిసిలు ఉన్నతంగా ఎదగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రావాలన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఉన్న బిసిలు అంతా కలిసి ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, ఎంఎల్ఎగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిసి నాయకులు గంపల అనిల్, బొద్దుకూరు సుధాకర్, జనార్దన్ గౌడ్, మధు, సింధూర కృష్ణ, మైపాటి సుబ్రహ్మణ్యం, చింతపంటి వెంకటరమణయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లోనవ్వం..

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రతిపక్ష పార్టీలు నీచ రాజకీయాలతో ప్రలోభాలకు గురిచేసేందుకు చూస్తున్నారని, అలాంటి ప్రలోభాలకు తాము లొంగే వారము కాదని, తమకు జెడ్‌పిటిసిగా అవకాశమిచ్చిన వైసిపిని, మేకపాటి కుటుంబాన్ని వీడే ప్రసక్తే లేదని ఆత్మకూరు జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి తెలియజేశారు. గురువారం బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేత వేణుగోపాల్ రెడ్డికి మేకపాటి కుటుంబం ఎంతో విలువనిచ్చిందని, తమ అందరి అభిప్రాయాన్ని కూడా కాదని, దివంగత మంత్రి గౌతమ్‌రెడ్డి ఎంపిపిగా అవకాశం కల్పించారన్నారు. పార్టీ మారే సమయంలోనైనా గౌతమ్ రెడ్డి గుర్తుకు రాలేదా అని ఆమె ప్రశ్నించారు. మేకపాటి కుటుంబం ఇచ్చిన ఎంపిపి పదవికి రాజీనామా చేసి అప్పుడు పార్టీ మారితే బాగుండేదన్నారు. ఆయన పార్టీ మారిన సమయంలో జెడ్‌పిటిసి, సర్పంచ్‌లు వస్తారని చెప్పారన్న విషయం తమకు తెలిసిందని, ఐదేళ్ల ఒక పార్టీలో ఉండి అందరితో స్నేహంగా ఉండి నమ్మక ద్రోహం చేసి బురదలో దిగారని దుయ్యబట్టారు. ఆ బురదను తమకు మాత్రం అంటించవద్దని సూచించారు. కౌన్సిలర్ చెరుకూరు కామాక్ష్యయ్యనాయుడు మాట్లాడుతూ 2014 ఎన్నికల నుంచి గౌతమన్న సైనికులుగా పనిచేశామని, ఈ 10ఏళ్ల కాలంలో మేకపాటి కుటుంబం నమ్ముకున్న వారిని అందలం ఎక్కించిందని, ఆయన పెట్టిన భిక్షతోనే పలువురు ఉన్నత పదవులు అనుభవిస్తున్నారన్నారు. వైసిపిలోని గౌతమన్న సైనికులను కొనే స్థాయి ఎవరికి లేదన్నారు. ఆత్మకూరు

మాట్లాడుతున్న ఆత్మకూరు జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి

మున్సిపాలిటీలో కౌన్సిలర్లు కూడా పార్టీ మారుతారంటూ మాట్లాడుతున్నారని, ఒక్కసారి కౌన్సిల్‌ను గమనిస్తే దివంగత మంత్రి గౌతమ్‌రెడ్డి కార్యకర్తలకు అవకాశమిచ్చి ఉన్నత రాజకీయ పదవులు వచ్చేలా చేశారని, మోసగాళ్లు చెప్పే మాటలు విని ఎవరు పార్టీ మారవద్దన్నారు. టిడిపికి నిజమైన నాయకులే లేకుండాపోయారని, వైసిపి నుంచి వెళ్లిన వారే ఎంపి, ఎంఎల్ఎ అభ్యర్థులుగా మారారని, సమావేశాల్లో సైతం మన పార్టీ నుంచి వెళ్లిపోయిన వారే ఉంటున్నారన్నారు. 2024 ఎన్నికల్లో విక్రమన్నను భారీ మెజారిటీతో గెలిపించి మంత్రిని చేసుకుంటామన్నారు. పార్టీ నాయకుడు వాసిలి బొడ్డు గిరినాయుడు మాట్లాడుతూ దివంగత మంత్రి గౌతమ్ రెడ్డి ప్రతిగ్రామంలో యువతను ప్రోత్సహిస్తూ ఒక టీంను ఏర్పాటు చేసుకున్నారని, ఆయన మరణానంతరం ఆయన సోదరుడు తమ అందరినీ ఆయన లాగే ఆదరించి ప్రోత్సహించారని తెలిపారు. ప్రతి గ్రామం నుండి యువ నాయకులు విక్రమ్‌రెడ్డి విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. పార్టీ మారిన వేణుగోపాల్ రెడ్డికి మేకపాటి కుటుంబం ఇచ్చిన మర్యాదను నిలబెట్టుకోలేక పోయారని, ఇలాంటి వారు వెళ్లిన పార్టీకి ఎలాంటి నష్టం లేదని, తామంతా ఒక టీంగా ఏర్పడి ఎంఎల్ఎగా విక్రమ్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుని తీరుతామన్నారు.

'ఆరోగ్య సురక్ష'ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని శకునాలపల్లి హెల్త్ క్లినిక్ సెంటర్‌లో శుక్రవారం జరిగే ఆరోగ్య సురక్ష -2 కార్యక్రమాన్ని పంచాయతీ ప్రజలు వినియోగించుకోవాలని ఎంపిడిఒ డి.ఈశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సచివాలయ పరిధిలోని గ్రామ పంచాయతీల ప్రజలు అందరూ హాజరై ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించుకొని వైద్యుల సలహాలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ లోని గ్రామాల ప్రజలు అధికమవుతున్న ఈ ఎండలను దృష్టిలో పెట్టుకొని సకాలంలో వైద్య శిబిరానికి చేరుకొని వైద్యులు అందించే వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నిశాఖల అధికారులు పాల్గొని కార్యమాన్ని విజయవంతం చేయాలన్నారు.

'మలిశెట్టి' కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కావలి :

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు తల్లి మలిశెట్టి ఈశ్వరమ్మ ఉత్తర క్రియల కార్యక్రమంలో కావలి ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరితో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వంటేరు, మాలేపాటి నివాళులు

ప్రజాశక్తి-కావలి :

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు తల్లి మలిశెట్టి ఈశ్వరమ్మ ఉత్తర క్రియల కార్యక్రమంలో గురువారం మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి, కావలి నియోజకవర్గ టిడిపి నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొని చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరితో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లిపాడు అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ప్రచారం నిర్వహిస్తున్న నీలిమారెడ్డి

పల్లిపాడు గ్రామ అభివృద్ధిలో వేమిరెడ్డి దంపతుల పాత్ర కీలకమని వేమిరెడ్డి నీలిమారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పల్లిపాడు గ్రామంలో కోవూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కుమార్తె నీలిమారెడ్డి టిడిపి నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో అందజేసి టిడిపి అందించే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నీలిమారెడ్డి మాట్లాడుతూ పల్లిపాడు గ్రామాన్ని తమ తండ్రి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దత్తత తీసుకొని సుందరంగా తీర్చిదిద్దారన్నారు. గ్రామానికి వాటర్ ట్యాంక్ రోడ్లు అన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. పల్లిపాడు గ్రామ ప్రజలంతా కలిసి ఎంఎల్ఎగా ప్రశాంతి రెడ్డిని, ఎంపిగా ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ కార్యనిర్వాహణ కార్యదర్శి చెంచుకిషోర్, నెల్లూరు రవీందర్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమని, వారు శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకొని విధులు నిర్వహించాలని ఉన్నతాధికారులు తెలియజేశారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఎఇఆర్ఒ అరుణాదేవి, ఎంసిసి నోడల్ అధికారి తోట వెంకటకృష్ణ కుమారిలు సెక్టోరల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నియమించిన సెక్టోరల్ అధికారుల పాత్ర ఈ ఎన్నికల్లో ఎంతో కీలకమన్నారు. సెక్టోరల్ అధికారులు మండలంలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన లేఅవుట్లు వేగంగా తయారు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల పూర్తి బాధ్యత సెక్టోరల్ అధికారులదే అని తెలియజేశారు. పోలింగ్ ప్రక్రియ ముగిసేంత వరకూ ఎంతో బాధ్యతగా పని చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వివరాలు రూట్ మ్యాపులు తదితర వివరాలు తయారు చేసుకుని అందుబాటులో

పోలింగ్ కేంద్రంలో పరిశీలిస్తున్న అధికారులు

ఉంచుకోవాలన్నారు. విధులు నిర్వహించే సిబ్బంది ఎన్నికల కమిషన్ నియమ నిబంధన లోబడి పని చేయాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని రెండు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, జరగనున్న ఎన్నికలకు ప్రత్యేక ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమంలో ఎస్ఐ కె.తిరుపతయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-కావలి

జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి జనసేన పార్టీని వీడి వైసిపిలోకి వెళ్లారని, కావలి పట్టణంలో జనసేన నియోజకవర్గ అధ్యక్షుడు ఆలహరి సుధాకర్ ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గ కోఆర్డినేటర్ సుధీర్ నియోజకవర్గ పవన్ కళ్యాణ్ అధ్యక్షుడు ఆలా శ్రీనాథ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి భారీగా బాణాసంచాలు కాల్చి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుక్రాంత్ రెడ్డి జనసేన పార్టీలో ఉంటూ పార్టీకి ఎంతో ద్రోహం చేశారన్నారు. ఆయన మొదటినుంచే నెల్లూరు జిల్లాలో పలు నియోజకవర్గాల్లో గ్రూపులు చేసి జనసేన పార్టీని బలహీన పరిచారన్నారు. రేపటినుంచి జనసైనికులు అందరూ కలిసికట్టుగా పనిచేసి, కావలి ఉమ్మడి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కావ్య క్రిష్ణారెడ్డిని, ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మురళి, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగప్యాకెట్లు అందజేస్తున్న ఇంతియాజ్

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇందుకూరు పేటలో టిడిపి మైనార్టీ నాయకులు షేక్ ఇంతియాజ్ పేదలకు, ముస్లిం సోదరులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ఇందుకూరుపేట మండలం ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అల్లా ఆశీర్వాదంతో మండలంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.

నాయకుల ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-సంగం

మండలంలోని దువ్వూరు, మర్రిపాడు, చెన్నవరప్పాడు గ్రామాలలోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో గురువారం మాజీ మంత్రి, టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఆనం రామనారాయణ రెడ్డికి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. రాబోయే ఎన్నికల్లో తమ గెలుపునకు అందరూ గట్టిగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో 86 లక్షలకు పైగా రేషన్ కార్డులను మధ్యతరగతి కుటుంబాలకు అందిస్తే వైసిపి ప్రభుత్వం కేవలం 63లక్షల రేషన్ కార్డులు మాత్రమే లబ్ధిదారులకు అందించిందన్నారు. సుమారు 20 లక్షలకు పైగా రేషన్ కార్డులను వైసిపి ప్రభుత్వం తొలగించిందని తెలిపారు. పిల్లలకు ఇచ్చే అమ్మఒడి పథకం నగదులో కూడా కోతలు విధిస్తున్నారని విమర్శించారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ విషయంలో కూడా జగన్మోహన్ రెడ్డి మాట తప్పారన్నారు. రాష్ట్రంలో విషపూరిత మద్యం తయారీదారులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభ్యర్థులుగా నిలబెట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రవీంద్రారెడ్డి, శేఖరయ్య, కర్నాటి రవీంద్రా రెడ్డి, మారెళ్ల శ్రీనివాసులు, శ్రీనివాసులు యాదవ్, సర్పంచ్ ఆనం ప్రసాద్ రెడ్డి, దయాకర్ గౌడ్, మంజుల నాయుడు, రత్నయ్య, హరి రెడ్డి, జనార్దన్ రెడ్డి, పార్థసారథి రెడ్డి, భీమేశ్వర రెడ్డి, గోపి నాయుడు, కాకు మధు, బాబు, పట్టాభి, తదితరులు పాల్గొన్నారు.

'ఆనం'కు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-అనంతసాగరం

టిడిపి అధ్యక్షురాలుగా నియమించినందుకు ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి మునగపాటి సునీత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆమె చిలకలమర్రి గ్రామంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనం విజయం కోసం ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలతో చర్చించి విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మునగపాటి సుబ్బరాజు, నంది మండలం వెంకటరాజు, టిడిపి నాయకులు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు చివరి అవకాశం

ప్రజాశక్తి-అనంతసాగరం

కేంద్ర ఎన్నికల సంఘం 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు, చేర్పులు, మార్పులు ఏప్రిల్ 15వ తేదీ దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించారు. దరఖాస్తులకు ఐదు రోజులు గడువు మాత్రమేఉందా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే బూత్ లెవెల్ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

టిడిపిలో పలువురు చేరికలు

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని 18వ వార్డు బిసి కాలనీకి చెందిన పాశం ఏడుకొండలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వార్డు ఇన్‌ఛార్జి శానం హరి ఆధ్వర్యంలో టిడిపి - జనసేన ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. కావలి మండలం అన్నగారిపాలెంకు చెందిన కాకు బాబూరావు, సురేష్, మాలి, వారి అనుచరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.

కావలి పట్టణం 31వ వార్డుకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కీలక నాయకుడు గన్నవరం దశరథ రామయ్య వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి - జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ఆయనకు టిడిపి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. ఈ సందర్భంగా దశరథ రామయ్య మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిల అనైతిక కలయిక నిరసిస్తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడామన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి గెలుపునకు కృషి చేస్తానని తెలియజేశారు.

టిడిపిలోకి ఎంపిటిసి చేరిక

కావలి రూరల్ మండలం చెన్నాయపాలెం బిట్ -1 ఎంపిటిసి మానం విజయ నిర్మల వైసిపిని వీడి టిడిపిలో చేరారు. గురువారం మాజీ సర్పంచ్ అంజయ్య, మర్రి శివప్రసాద్ ఆధ్వర్యంలో విజయ నిర్మల ఆమె భర్త రమేష్ తెలుగుదేశం పార్టీలో చేరారు. విజయ నిర్మల ఎఎంసి ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ మరదలు కావడం విశేషం. కావలి టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు.

గిరిజనులను భయపెట్టొద్దు..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మాట్లాడుతున్న ఏకొల్లు చిన్న

మండలం లోని సోమ రాజుపల్లి మూలకట్ట గిరిజన కాలనీలోని గిరిజనులను భయభ్రాంతులకు గురి చేయొద్దని గిరిజన నాయకుడు ఏకొల్లు చిన్న పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. తాను వైసిపి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షకుడనై తనకు సంబంధించిన 80 మందితో ప్రసన్నకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపిలో చేరితే కొంతమంది టిడిపి నాయకులు తమ కాలనీ వాసులను బెదిరించి తాము వైసిపిలో చేరలేదని మీడియా ముఖ్యంగా చెప్పించడం అసత్యమన్నారు. మీడియాతో మాట్లాడిన వారికి తమకు సంబంధం లేదని తెలిపారు. గిరిజనులను బెదిరించి మీడియా సమావేశాలు ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ప్రసన్నకుమార్ రెడ్డికి తమ పంచాయతీ తరపున వెయ్యి ఓట్లు మెజార్టీ ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల రంజాన్ వేడుకలు

ప్రజాశక్తి-కావలి

పవిత్ర రంజాన్ సందర్భంగా గురువారం కావలి వైకుంఠ పురం మదీనా మసీద్‌లో కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మదీనా మసీద్ కమిటీ సభ్యులు కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి స్వాగతం పలికి ప్రార్థనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మసీదు పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలం లోని తోటల చెరువుపల్లి తిమ్మారెడ్డిపల్లి, పెద్దిరెడ్డిపల్లి, విలువూరు, తూర్పు బోయమడుగుల, వరికుంటపాడు తదితర గ్రామాలలో ముస్లిం సోదరులు పవిత్ర పర్వదినమైన రంజాన్ పర్వదిన వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముస్లిం సోదరులు ఈద్గాకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి రంజాన్ పర్వదిన ప్రాముఖ్యతను ముస్లిం మత పెద్దలు వివరించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పేదలకు దానధర్మాలు చేశారు. మిత్రులను, ఆత్మీయులను ఆహ్వానించి కలిసిమెలిసి భోజనాలు చేశారు.

ప్రజాశక్తి-సంగం మండలంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. సంగం గ్రామంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలం లోని సోమశిల, అనంతసాగరం, పాతదేవ రాయపల్లి, ఉప్పలపాడు, ముస్తాపురం, ఆమెనిచిరువెల్ల గ్రామాలలో గురువారం భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు జరుపుకు న్నారు. ఈద్గాలో మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరు లు ఒకరినొకరిని అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. కార్యక్రమంలో మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండల పరిధిలో పలు మసీదులలో రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గురు వారం మసీదు వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగ నం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కాకర్ల సురేష్ ప్రార్థనలు

ప్రజాశక్తి-ఉదయగిరి : పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని గురువారం ముస్లిం సోదరులు ఈద్గా దగ్గర చేసే ప్రత్యేక ప్రార్థనల్లో నియోజకవర్గం తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పాల్గొన్నారు. మత పెద్ద మౌలాసాబ్ పఠించిన దివ్య ఖురాన్ సూత్రాలను ఆలకించారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులం దరికీ తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనవెంట మాజీ జెడ్‌పి ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, రాష్ట్ర మైనార్టీసెల్ నాయకులు షేక్.రియాజ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు సయ్యద్, సజీల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : నెల రోజులపాటు కఠోర ఉపవాస దీక్షల అనంతరం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే ఈద్గా వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరినొకరు ఆ లింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రేమ సోదర భావం శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమని ముస్లిం పెద్దలు అన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసిన తేనేటి విందుకు కాలేషా నివాసంలో రంజాన్ వేడుకలకు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. గురువారం వింజమూరు మండలంలోని మాజీ సర్పంచ్ ఆర్య వైశ్యుల నాయకులు కొండా వెంకటేశ్వర్లు తన నివాసంలో మండలం ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమా నులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఈద్గా మైదానంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎంఎల్ఎ విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

పేదలకు సేవ చేయడమే ధ్యేయం

ప్రజాశక్తి-కావలి

తన చివరి శ్వాస వరకూ కావలి నియోజకవర్గ ప్రజల కోసమే పని చేస్తానని, కావలి నియోజకవర్గ స్వతంత్ర ఎంఎల్ఎ అభ్యర్థి పసుపులేటి సుధాకర్ పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రత్యేకించి కావలి నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన అజెండాగా పని చేస్తానని వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కావలి రూరల్ మండలం అన్నగారిపాలెంలో గురువారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పసుపులేటి సుధాకర్‌ను కలిసి మాట్లాడారు. తామంతా పసుపులేటి వెంటే ఉంటామని తీర్మానం చేశారు. ఈ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా సుధాకర్‌ను గెలిపించుకు తీరుతామన్నారు. ఈ సందర్భంగా పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ కేవలం సేవ చేయడం కోసమే తన రాజకీయాల్లోకి వచ్చానన్నారు. నిస్వార్థంగా పదేళ్లుగా సేవ చేస్తున్నానని, మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలంటే కచ్చితంగా రాజకీయాల్లో పదవి ఉండి తీరాలని, అందుకోసమే తాను ఎంఎల్ఎగా గెలిస్తే సొంత నిధులతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి

మాట్లాడుతున్న పసుపులేటి సుధాకర్

చేసుకుంటానన్నారు. ఇక గ్రామాల్లో ఇప్పటికే తాను చేసిన సేవా కార్యక్రమాలను గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. అధికార పార్టీలో ఇప్పటికే అవినీతి చేసి దోచేసిన ఎంఎల్ఎ పోటీ చేస్తున్నారని, మరోవైపు టిడిపి నుంచి దోచుకునేందుకు ఇంకో నేత సిద్ధంగా వస్తున్నారని, ఈ ఇద్దరినీ ఎదుర్కొనేందుకు ప్రజల తరపున తాను ముందుకు వస్తున్నానని పసుపులేటి అన్నారు. కార్యక్రమంలో టీం పసుపులేటి సభ్యులు భయ్యా సుధాకర్, షేక్ బాబు, సురగని శ్రీను, ప్రళయ కావేరి, ప్రభాకర్, ప్రవీణ్, అంకయ్య, మోహన్, గోపి, శ్రీను, నాగేంద్రబాబు, పార్వతయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కావ్య క్రిష్ణారెడ్డి ప్రార్థనలు

ప్రజాశక్తి-కావలి : రంజాన్ పండుగ సందర్భంగా గురువారం కావలి పట్టణం కసాయి వీధిలోని అక్సా మసీద్‌లో ఉదయం 7.30 గంటలకు నిర్వహించిన ప్రార్థనల్లో కావలి టిడిపి - జనసేన ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ముస్లిములకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈద్గాలో మేకపాటి ప్రత్యేక ప్రార్థనలు

ప్రజాశక్తి-ఉదయగిరి : పవిత్ర రంజాన్ సందర్భంగా ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో నియోజక వర్గ ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. గురువారం స్థానిక ఈద్గాలో రంజా పండుగ పర్వదినాన ముస్లిం మత పెద్దలు జరిపే ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం యువనేత భవిష్యత్ తరాల ఆశాకిరణం మేకపాటి అభినవ్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, ఎంపిపి మూలే పద్మజ వినయ్ రెడ్డి, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, మతపెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరమ్మతులకు నోచని తాగునీటి బోరు

- మూగజీవాలతోపాటు దరఖాస్తుదారులు వేదన

ప్రజాశక్తి-ఉదయగిరి

నిత్యం అనేక పనులపై వచ్చే దరఖాస్తు దారులు కార్యాలయం ఎదుట ఉన్న అనేక దుకాణాలతో పాటు మూగజీవాలైన శునకాలు పక్షులు తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉన్న చేతి పంపుపై ఆధారపడి జీవనాన్ని వ్యాపారాలు సాగిస్తూ ఉండేవారు. అటువంటి చేతిపంపు నేడు మరమ్మతులకు గురై శిథిలావస్థకు చేరుకుంది. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులకు గురైన చేతిపంపులను రిపేరు చేయించి అనునిత్యం నీరు అందుబాటులో ఉండేలా ఆ చేతి పంపునకు మరో ఒక పైపు అదనంగా వేసి ఆ చేతి బోరుపై ఆధారపడి ఉన్న వారికి పంపును వాడుకలోకి తీసుకురావాలని తహశీల్దార్ సబ్ రిజిస్టర్, సబ్ ట్రెజరీ అనేక కార్యక్రమాలపై వచ్చే మహిళలు దరఖాస్తుదారులు ఆవేదన చెందుతున్నారు. అనునిత్యం రిజిస్ట్రేషన్

తదితర అంశాలపై కార్యాలయం ఆవరణలోకి చిన్నారులతో వస్తున్నామని మరమ్మతులు గురైన చేతి బోరు ప్రమాదకరంగా మారి ఉందని, దాంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. అంతేకాకుండా మూగజీవాలైన శునకాలు ఆవులు వివిధ రకాల పక్షులు అక్కడ నిల్వ ఉండే నీటిని తాగి జీవనం సాగిస్తూ ఉండేవని కానీ ఇప్పుడు అపంపు ప్రమాదకరంగా మారడంతో వాటికి నీరందక అల్లాడుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించి వాడుకులోకి తెచ్చి వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చాలని పలువురు దుకాణ యజమానులు దరఖాస్తుదారులు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

ఎన్నికల కోడ్‌లోనూ తగ్గని మద్యం..

ప్రజాశక్తి-వరికుంటపాడు

త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. మండలంలోని ఇసుకపల్లి, కాం చెరువు, తూర్పు బోయమడుగుల, వరికుంట పాడు, విరువూరు, కొండాయపాలెం గ్రామాలలో బెల్టు షాపులు నడుస్తున్నప్పటికీ ఎస్ఇబి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ బెల్టు షాపులు తెల్లవారుజామున 5 నుంచి ప్రారంభమవుతున్నాయి. ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉదయం 11 గంటలకు తెరుస్తారు. అప్పటివరకు వీరి అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. సంబంధిత అధికారులు వీటిపై చర్యలకు వెనకాడడం వెనుక రాజకీయ ప్రమేయమా లేక నెలవారి మామూళ్ల అన్న అనుమానాలు జనాల్లో తలెత్తుతున్నాయి. గత కొంతకాలంగా ప్రభుత్వ మద్యం దుకాణంలో చీప్ లిక్కర్ దొరకడం లేదని మందుబాబులు గగ్గోలు పెడుతున్నారు. ఖరీదైన మద్యం మాత్రమే ఉంటుందని అంటున్నారు. చీప్ లిక్కర్లను అందులో పని చేసే సిబ్బంది సీసాకు రూ.10 తీసుకొని బెల్ట్‌షాపు వారికి అమ్ముకుంటున్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలలో చీప్ లిక్కర్ కరువవడం బయట లభ్యం కావడంపై వీరి ఆరోపణలకు బలం చేకూరుతుంది. మందుబాబులకు 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో పీకల దాకా సేవించి పలుచోట్ల అల్లర్లకు పాల్పడుతున్నారు. బెల్ట్ షాపుల విషయమై ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

క్యూలో నిలుచుతున్న దృశ్యం

వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిద్ధం

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తెలుగుదేశం పార్టీ మంచి మెజార్టీతో అత్యధిక స్థానాలు గెలుపొంది అధికారంలోకి రావడం ఖాయమని నెల్లూరు సిటీ అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు శరణి పేర్కొన్నారు. నెల్లూరు నగర పరిధిలోని 10వ డివిజన్ పరిధిలోని బాపు కాలనీ సిఆర్‌పి డొంక తదితర ప్రాంతాల్లో గురువారం ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శరనీ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు.ముఖ్యంగా నిరుపేదలను ఆదుకోవడంలో జగన్ సర్కార్ నిర్లక్ష్యం వహించిందన్నారు. అధిక ధరలతో ప్రజలు అల్లాడిపోతున్నారని, ఒక్క ఛాన్స్ అని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ధరలతో ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. ఇంటి పన్నులు చెత్త పనులు కరెంటు ఛార్జీలు నిత్యావసర సరుకులు అన్ని ధరలు ఇష్టారాజ్యంగా పెంచేసి ప్రజల పై మోయలేని భారాన్ని జగన్ సర్కార్ మోపిందన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరల నియంత్రణ కోసం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కందుకూరు

గుడ్లూరు మండలం, దారకానిపాడు గ్రామం ఎస్‌సి కాలనీకి చెందిన తలతోటి సింగయ్య (28)కు గత 7నెలల క్రితం కావలికి చెందిన ప్రవళిక తో వివాహం జరిగింది. గురువారం భార్యాభర్తలకు చిన్నపాటి గొడవ జరగడంతో సింగయ్య మనస్థాపానికి గురై థమ్స్ అప్ లో పురుగుల మందు కలుపుకొని తాగాడు. సింగయ్య తో పాటు తన భార్య ప్రవళిక కూడా పురుగుల మందు తాగిందనే విషయం తెలిసిన సింగయ్య తల్లి హుటాహుటిన కందుకూరు పట్టణంలోని ఏరియా వైద్యశాలకు తరలించారు. సింగయ్యకు వైద్యం చేస్తుండగా మృతిచెందాడు. తన భార్య ప్రవళిక పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు.

అల్లా దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

ప్రజాశక్తి-విడవలూరు

ముస్లిములు పవిత్రంగా నెల రోజుల పాటు ఉపవాసాలు ఉండి గురువారం రంజాన్ సందర్భంగా కొడవలూరు ఈద్గాలలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా వస్తుందని కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అల్లా దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరారు. నియోజక ^వర్గాన్ని

మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా అతి సుందరంగా అన్ని వసువులతో సమకూరుస్తానని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పశుగ్రాసం తరలింపు..

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలో రెండేళ్లుగా తీవ్ర వర్ష ప్రభావంతో పంటలు పండటం లేదు. దాంతో పొలాలు బీళ్లుగా దర్శనమిస్తున్నాయి. ఈ ప్రాంతంలో పాడి పరిశ్రమలతో జీవించే కుటుంబాలు ఎక్కువగా ఉన్నారు. వారంతా పశువులను కాపాడుకునేందుకు డెల్టా ప్రాంతమైన కావలి, నెల్లూరు, ఆత్మకూరు పరిసర ప్రాంతాల నుండి వేల రూపాయలు వెచ్చించి పశుగ్రాసం కొనుగోలు చేస్తున్నారు. ట్రాక్టర్లపై గ్రాసాన్ని గ్రామాలకు తీసుకువెళ్తున్నారు. గత ఏడాది కంటే ట్రాక్టర్ వరి గడ్డి రూ.10వేలు అదనంగా పెరిగింది. మొత్తంగా ట్రాక్టర్ వరి గడ్డి రూ.23వేల నుంచి రూ.30 వేల వరకు ఉంది.

శ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.P.No:74/2021

ధర్మవరపు వెంకట ప్రసాద్ ... పిటీషనరు

Vs

ధర్మవరపు అఖిల ... రెస్పాండెంట్

To,

ధర్మవరపు అఖిల, భర్త వెంకట ప్రసాద్,
B.V.నగర్, N.G.O. కాలని, నెల్లూరు,
నెల్లూరు జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటీషనరు పిటిషను పరిహారం కోరుచూ మీపై పై కోర్టులో పిటీషను దాఖలు చేసినందున సదరు పిటిషనులో మీరు పై కోర్టు ఎదుట తేదీ:07-05-2024 న ఉదయం 10.30 ని.లకు మీరు స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

వాయిదా తేది : 07-05-2024

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
వేరేసి రమణారెడ్డి, బి.కాం.బి.యల్.
పిటీషనరు తరుపు న్యాయవాది,
దరిశి ప్రకాశం జిల్లా.
సెల్:9441275441

ట్యాంక్ బండ్ తరహాలో నెక్లెస్ రోడ్డు..

ప్రజాశక్తి- నెల్లూరు సిటీ

నెల్లూరు నగరం శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డును టిడిపి అధికారంలోకి రాగానే హైదరాబాదులోని ట్యాంక్ బండ్ తరహాలో నిర్మిస్తామని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు.డిప్యూటీ మేయర్, టీడీపీ నేత రూప్‌కుమార్ యాదవ్‌తో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నెల్లూరు ప్రజలకు ఆహ్లాదం కలిగించేందుకు హైదరాబాద్ తరహాలో ట్యాంక్ బండ్ నిర్మించాలని తలంచి ఆ మేరకు ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ హయాంలో ఫస్ట్ ఫేజ్ కింద నెల్లూరు స్వర్ణాల చెరువు వద్ద ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్డుకు శ్రీకారం చుట్టామన్నారు.

మాట్లాడుతున్న నారాయణ

ఆ మేరకు పనులు కూడా పూర్తి చేశామన్నారు. మిగిలిన పనులు పూర్తి చేసేలోపు ఎలక్షన్ రావడంతో టీడీపీ ప్రభుత్వం మారిందన్నారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ నెక్లెస్ రోడ్డు విషయాన్ని పూర్తిగా గాలికి వదిలేసి నెల్లూరు ప్రజలకి ఆహ్లాదాన్ని దూరం చేసిందని మండిపడ్డారు. ఈ పనులు ఎక్కడ పూర్తి చేస్తే టీడీపీకి మంచి పేరు వస్తుందోనని అసలు ఆ విషయాన్ని మరుగన పెట్టారని ఆగ్రహించారు. త్వరలో రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపిస్తే ఆగి పోయిన పనులను పూర్తి చేసి... నెక్లెస్ రోడ్డును నెల్లూరుకే తలమానికంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

శివుని' కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-విడవలూరు

స్థానిక మండల పరిషత్ ఉపాధ్యక్షులు శివుని నరసింహారెడ్డి మాతృమూర్తి శివుని లక్ష్మమ్మ ఉత్తర క్రియలలో గురువారం ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, డిఎఎ చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు.వీరి వెంట కోవూరు మండల వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

నేడు ఎంఎల్ఏ రాక

ప్రజాశక్తి-విడవలూరు

నియోజకవర్గ శాసనసభ్యులు నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం 03.00 గంటలకు కోవూరు మండలం మోడేగుంట గ్రామంలో వైసిపి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డి తో కలిసి కోవూరు శాసన సభ అభ్యర్థి నల్లప రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని ఎఎంసి చైర్మన్ రాధాకష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దృశ్యం

దాహం.. దాహం..!

ఉదయగిరి మండలంలో ఎండ తీవ్రత నేపథ్యంలో కాకులు దాహం తీర్చుకునేందుకు బోరువద్ద వేచి ఉన్న పక్షులు

కోడ్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకోండి..!

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

అధికారులనుద్దేశించి మాట్లాడుతున్న ముఖేష్‌కుమార్ మీనా

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లాలో కోడ్ ఉల్లంఘనలు, సీజర్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. గురువారం కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కలెక్టర్ హరి నారాయణన్, ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్, నెల్లూరు, కోవూరు, రూరల్ అసెంబ్లీ నియోజ కవర్గాల రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్, సేదు మాధవన్ మలోల, ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు, విఎస్‌టి బందాలతో సిఇఒ ముఖేష్ కుమార్ మీనా ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. మీనా మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా మాడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను పక్కాగా అమలు చేయాలని, కోడ్ ఉల్లంఘిస్తే నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మద్యం విక్ర యాలు, గోడౌన్లలో మద్యం నిల్వలపై ప్రత్యేక దష్టి పెట్టాలని సూచించారు. చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా వుంచి సీజర్లను పెంచాలని ఆదేశించారు. ఎలాంటి ఘర్షణలకు తావులేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు.

పక్కాగా ఏర్పాట్లు : కలెక్టర్

ఎన్నికల నిర్వహ ణకు జిల్లాలో చేపడు తున్న కార్యక్ర మాలను కలెక్టర్ ఎం హరినారాయణన్ పవర్ పా యింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఈవో మీనాకు వివరించారు. జిల్లాలో ఓటరు దరఖా స్తులను సత్వరమే పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 2460 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. మూడు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న ప్రాంతాల్లో ఓటరు ఫెసిలిటేట్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఎన్నికల సిబ్బందికి కార్యక్రమాలు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ఈవీఎంలు పూర్తిస్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. క్యూలైన్లు, బారికేడిరగ్, మంచినీరు, సిసి కెమెరాలు ఏర్పాట్లపై దష్టిసారించామన్నారు. ఈనెల 12న రాజకీయ పార్టీల ప్రతినిధులతో ర్యాండమైజేషన్ నిర్వహిం చనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు సకాలంలో చేపడుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కాగా అమలు చేస్తున్నామని చెప్పారు. కలెక్టరేట్లో ఎం సి ఎం సి కమిటీని ఏర్పాటుచేసి రాజకీయ పార్టీల ప్రకటనలకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 137 ముందస్తు అను మతులను మంజూరు చేశామన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన పై వస్తున్న ఫిర్యాదులను సకాలంలో పరిష్క రిస్తున్నామని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్, హెూమ్ ఓటింగ్ పై ఎన్నికల అధికారులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఎఎస్‌పి సౌజన్య, నోడల్ అధికారులు శర్మద, ప్రసాదరావు, సదారావు, బాపిరెడ్డి, సాలెం రాజు, చందర్, అనిత, పద్మాదేవి, పివిజె రామారావు, సురేష్‌కుమార్, శ్రీనివాసులు, వెంకట్రావు, పద్మావతి ఉన్నారు.

నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

నెల్లూరు డెస్క్ : ఈ ఏడాది మార్చి - 2024 లో జరిగిన ఇంటర్ మొదటి ,రెండో సంవత్సర, జనరల్ , ఒకేషనల్ విద్యార్థుల పరీక్షా ఫలి తాలను నేటి ఉదయం 11 గంటలకు ఇంటర్ విద్యామండలి కార్యదర్శి సౌరభ్ గౌర్ ు తాడేపల్లి లోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విడుదల చేయనున్నట్లు, నెల్లూరు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి (ఆర్ఐఒ) డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

పూలే ఆశయసాధనకు కృషి

కందుకూరులో..

నెల్లూరు : సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే అడగు జాడల్లో నడుచుకుంటూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే198వ జయంతి సందర్భంగా గురువారం కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబా పూలే చిత్ర పటానికి కలెక్టర్ హరి నారాయణన్, కమిషనర్ వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, డిఆర్ఓ లవన్న, పలువురు జిల్లా స్థాయి అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కలెక్టర్ హరి నారాయణన్ మాట్లాడారు. ఏఎస్పీ సౌజన్య, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, అడిషనల్ కమిషనర్లు శర్మద ఉన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా నగరంలోని విద్యుత్ భవన్ లో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ శేషాద్రి బాలచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి చంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్స్ తిరుపతయ్య ఉన్నారు.

మానవతావాది పూలే..

సమాజంలో అందరికీ సమాన హక్కులు లభించాలని సమ సమాజ స్థాపనకు కషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతా వాది మహాత్మా జ్యోతి రావు పూలే అని జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతిని పురస్కరించుకుని గురువారం నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో గల మహాత్మా జ్యోతి బా పూలే విగ్రహానికి జాయింట్ కలెక్టర్ సేదు మాధవన్, జిల్లా అధికారులు, వివిధ బి.సి సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొండాయ పాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో గురువారం ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

జయంతి కార్యక్రమంలో కలెక్టర్ ఎం హరినారాయణన్

కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం భాస్కర్ రావు పాల్గొన్నారు.

కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నివాళు లర్పించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు వేణు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడి బోయిన వెంకటకష్ణ ఉన్నారు.

పూలే 197వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు కందుకురు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్దకు తరలి వెళ్లి జయంతి వేడుకలు నిర్వహించారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో..

సామాజిక విప్లవకారుడు, మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళి అరిపంచారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి. రఘు రామయ్య ఆలూరు తిరుపాలు మాట్లా డారు. 150 ఏళ్ల కిందటే కులవివక్షను అంటరానితనాన్ని రూపు మాప డా నికి తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు పూలే అనికొనియాడారు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి సుధీర్ నాయకులు దారా శివయ్య, మల్లె సింహగిరి, గుంటి వెంకటసుబ్బయ్య, ప్రజా సంఘాల నాయకులు కటికాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎపి చేతివృత్తిదారుల సమన్వయకమిటీ ఆధ్వర్యంలో..

జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ చేతి వత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూల మాలవేసి నివాళి అర్పించారు. జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంట రానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కషి చేశారన్నారు. మత్స్య కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, వడ్డెర వత్తి సంఘం జిల్లా నాయ కులు బెల్లంకొండ బాలవెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఎపిఎన్‌జిఒ ఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు రాష్ట్ర ఉపా ధ్యక్షులు బందరుపల్లి వెంకటేశ్వర్లు జిల్లా సహాధ్యక్షులు నందిమండలం ఆంజనేయవర్మ, నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులు చిలకా రామకష్ణారెడ్డి, మార్కండేయులు పాల్గొన్నారు.

లింగసముద్రం : లింగసముద్రం లోని టిడిపి కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని ఘనంగా నిర్వహిం చారు.గురువారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేశారు మండల తెలుగు యువత అధ్యక్షులు ఆడపా రంగయ్య, టిడిపి నాయ కులు వంకాయలపాటి మాల్యాద్రి, మాజీ ఎంపిపి పూరిమిట్ల బాలకోటయ్య, చిరుతోటి బాలకోటయ్య,ఎలిపాటి పుల్లయ్య,జంపాల శివ,మైలా కేశవరావు,బచ్చు మాల్యాద్రి, పూరిమిట్ల పెద్ద బ్రహ్మయ్య ఉన్నారు.

ఎపి చేతివృత్తిదారుల సమన్వయకమిటీ ఆధ్వర్యంలో..

పూలే దంపతుల ఆశయాలు స్ఫూర్తిదాయకం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



పూల దంపతుల విగ్రహాలకు నివాళి అర్పిస్తున్న విఎస్ఆర్

ప్రజాశక్తి-నెల్లూరు

కులవ్యవస్థను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని గురువారం నెల్లూరు నగరంలోని పూలే దంపతుల విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే వారి జీవిత పర్యంతం సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా , ప్రతి ఒక్కరినీ చదివించి తద్వారా సామాజిక విముక్తి సాధించాలన్న లక్ష్యంతో ఎన్నో కష్టాలు, నిర్బంధాలు ఎదుర్కొన్నారన్నారు. అటువంటి వారు నేటికీ ప్రజల మధ్య సజీవంగా ప్రజలు ఇచ్చే నినాదాల రూపంలో ఉన్నారంటే అలనాడు వారు చేసిన త్యాగాలే కారణ మన్నారు. ఆడపిల్లలకు చదువు చెప్పాలని, కుల వివక్షత రూపుమా పాలని ఎన్నో పోరా టాలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పోరాటాలు రాజ్యాంగ నిర్మాత డాక్టరు బి.ఆర్ అంబేద్కర్‌కి, కమ్యూనిస్టులకు స్ఫూర్తిదా యకంగా నిలిచాయన్నారు. కాంగ్రెస్ పార్టీ సైతం ఆదర్శంగా తీసుకుందన్నారు. స్వాతంత్రోద్యమంలో కులనిర్మూలన, అంటరానితనానికి వ్యతిరేకంగా మహోద్యమం రావడానికి దారి తీసిందన్నారు. ఆ నాడు జ్యోతిరావు పూలే దంపతులు వేసిన బీజం నేడు పెద్ద వటవృక్షమై కులవివక్షతకు వ్యతిరేకంగా, కులవ్యవస్థను నిర్మూలించేందుకు చేసే పోరాటానికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. సిపిఎం తరపున జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలేకి జోహార్లపిస్తూ వారి ఆశయాల సాధనకు స్ఫూర్తితో పనిచేస్తామని విజ్ఞప్తి చేశారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వారిలో జ్యోతిరావుపూలే దంపతులు ప్రముఖులన్నారు. అందరికి విద్య కావాలని, అందరికి విద్యనేర్పించే సమయంలో దాడులు సైతం జరిగాయన్నారు. ఈ దాడులను లెక్కచేయకుండా మహిళలకు విద్యనేర్పించడంలో ముందుకు సాగారన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య కులవివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, కమ్యూనిస్టు పార్టీ కులవివక్షతకు వ్యతిరేకంగా అనేక పోరాటు చేసిందన్నారు. భూములను పంపిణీ చేసిందన్నారు. పూలే దంపతుల ఆశయ సాధనకు కమ్యూనిస్టు పార్టీ ముందుంటుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.అజయ్‌కుమార్, మూలి వెంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, కాయం శ్రీనివాసులు, శ్రీనివాసులరెడ్డి, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.